క్లుప్తంగా

ఎస్పీకి ధన్యవాదాలు తెలిపిన బాధితులు



ఎస్పీకి స్వీటు అందజేస్తున్న మృతుడు వంశీకృష్ణ కుటుంబ సభ్యులు

నల్లగొండ : జిల్లా కేంద్రంలో వంశీకృష్ణను హత్య చేసిన నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ఎస్పీ శరత్ చంద్రపవార్‌కు మృతుడి కుటుంబ సభ్యులు శుక్రవారం ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి స్వీట్ అందజేశారు. నిందితులు నలపరాజు రాజేశ్, పెరిక సాయితేలకు నల్లగొండ న్యాయస్థానం జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

నకిరేకల్ : స్థానిక ఎక్సైజ్ పోలీస్ సర్కిల్ పరిధిలోని 18 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ మల్లయ్య శుక్రవారం వెల్లడించారు. ఈనెల 26నుంచి వచ్చే నెల 18వతేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. 23న లాటరీ పద్ధతిలో ఎంపిక ఉంటుందన్నారు. నకిరేకల్ టౌన్‌లో 9, కట్టంగూర్ మండలంలో 3, శాలిగౌరారం మండలంలో 3, కేతేపల్లి మండలంలో 3 వైన్స్ షాపులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈషాపుల్లో గౌడ్స్‌కు 4, ఎస్సీలకు 2 చొప్పున కేటాయించామని వివరించారు. ఒక్క షాపు దరఖాస్తు ఫాంతో పాటు రూ.3లక్షల డీడీ, లేదా చలాన్ రూపంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నల్లగొండ పేరు మీద చెల్లించిన రశీదులను జత చేయాలన్నారు. ఒక్కరు ఎన్ని దరఖాస్తులు అయినా చేసుకునే అవకాశం ఉందన్నారు. రిజర్వేషన్ కల్పించిన దుకాణాల్లో దరఖాస్తు చేసుకునే వారు కుల ధృవీకరణ పత్రం జత చేయాలని పేర్కొన్నారు.

చెక్కు అందజేత

తిప్పర్తి : మండల కేంద్రంలో ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుదీర్ పంపిణీ చేశారు. సుమారు రూ.2లక్షల విలువైన చెక్కులను ఆరు మంది బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, నాయకులు సత్యనారాయణ, నలపరాజు శ్రీనివాస్, ప్రశాంత్, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ చానల్‌లో చెట్లు, చెత్త తొలగింపు

మునుగోడు : మండలంలోని పలివెల ఫీడర్ చానల్‌లో పేరుకుపోయిన చెత్తను మాజీ సర్పంచ్‌లు తొలగించారు. గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పెద్ద వాగు చిన్నపాటి వరద రావడంతో ఆ నీరు ఫీడర్ చానల్ ఉన్న చెత్తతో పెద్ద వాగు నుంచి ఎల్లగూడెం, జక్కలవారిగూడెం, మునుగోడు పెద్ద చెరువులోకి వర్షం నీరు చెరువులకు రాకుండా వాగులో పారుతుంది. ఈ విషయం తెలిసిన మునుగోడు, జక్కలవారిగూడెం మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జక్కలి శ్రీను శుక్రవారం పలువురు ఫీడర్ చానల్‌లోని చెత్తను తొలగించారు. దీంతో వరద నీరు ఫీడర్ చానలోకి మళ్లింది. అనంతరం ఇరువురు మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరద నీరు సునాయసంగా కాల్వలోకి వెళ్లేలా చూడాలని కోరారు.

ఎల్ఐసీ సభలను జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

నల్లగొండ : ఈనెల 28న చౌటుప్పల్‌లో ఎల్ఐసీ సభను నిర్వహించనున్నట్లు ఏఓఐ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు నలపరాజు సైదులు అన్నారు. ఆయన శుక్రవారం నల్లగొండలోని ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో సభలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎల్ఐసి ఏఓఐ యూనియన్ పోరాటాల ఫలితమే పాలసీలపై పాలసీదారులపై వేసినటువంటి జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏఓఐ నల్గొండ బ్రాంచ్ అధ్యక్షుడు దారం వెంకన్న, కార్యదర్శి సుంకి దేవేందర్, బోయపల్లి కవిత, నారి నరసింహ, ప్రజ్ఞాపూర్ శివ శంకర్ , సైదులు, ఖమ్మంపాటి యాదయ్య, వెంకన్న, రవికుమార్, మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నాంపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ గాలెంక ఇందిర, కళాశాల అధ్యాపకులు శిరీష, బ్రహ్మాచారి, మహేశ్వర్ రెడ్డి, లోకేష్, మధుసూదన్ , సృజన్ కుమార్ ,రజియా బేగం, శివ పాల్గొన్నారు.

ప్రారంభించారు..వదిలేశారు!

- నిరుపయోగంగా చిట్యాల మార్కెట్ మడిగెల సముదాయం
- నిర్మాణం పూర్తయినా అద్దెకు ఇవ్వడంలో జాప్యం
- ఆదాయం కోల్పోతున్న మార్కెట్ కమిటీ



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వ్యాపార మడిగెల సముదాయం

చిట్యాల: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయ వనరులను పెంచుకునేందుకు రెండున్నర ఏళ్ల క్రితం భువనగిరి రోడ్డులో మడిగెల నిర్మాణాలను ప్రారంభించింది. చిట్యాల వ్యవసాయ మార్కెట్ ద్వారా కోటి నలభై లక్షల రూపాయల నిధులతో భువనగిరి రోడ్డు వెంట గల మార్కెట్ స్థలంలో 31 మడిగెలను నిర్మించారు. అయితే నేటికీ ఆ మడిగెలను అద్దెకు ఇవ్వకుండా నిరుపయోగంగా వదిలేశారు. దీంతో వ్యవసాయ మార్కెట్ వేలాది రూపాయల అద్దె నష్టపోవాల్సి వస్తోంది.

టెండర్‌ల నిర్వహణలో జాప్యం..

కోటి నలభై లక్షల రూపాయలతో నిర్మించిన 31 మడిగెల సముదాయాన్ని ఈ ఏడాది మే 26వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. కానీ వీటికి మార్కెటింగ్ శాఖ అధికారులు నేటివరకు అద్దెకు ఇవ్వడానికి టెండర్‌లు నిర్వహించడం లేదు. దీంతో వ్యవసాయ మార్కెట్‌కు ప్రతి నెలా రావాల్సిన వేలాది రూపాయల అద్దె రాకుండా పోయింది. మడిగెల నిర్మాణం పూర్తయినప్పటికీ వాటికి విద్యుత్ పనులను సంబంధిత కాంట్రాక్టర్ పూర్తిచేయకపోవడంతోనే టెండర్‌ల ఏర్పాటులో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసినట్లయితే ఈ మడిగెలను అద్దెకు తీసుకునేందుకు వ్యాపారస్తులు సిద్ధంగా ఉన్నారు.

రిజర్వేషన్‌ల వారీగా కేటాయింపు..

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ మడిగెలను రిజర్వేషన్‌ల ప్రాతిపదికన వ్యాపారస్తులకు కేటాయించనున్నారు. ఈ 31 మడిగెలలో 9 మడిగెలను బీసీలకు, 4 మడిగెలను ఎస్సీలకు, 3 మడిగెలను ఎస్టీలకు, ఒక మడిగె పీహెచ్‌సీ(దివ్యాంగులకు), 14 మడిగెలను ఇతరులకు కేటాయించే విధంగా రిజర్వేషన్లను రూపొందించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ మడిగెలను ఓపెన్ టెండర్‌ల ద్వారా కేటాయించనున్నారు. ఓపెన్ టెండర్‌లో ఒక్కో మడిగెకు నెలవారీగా రూ.5500 ప్రారంభ అద్దెగా నిర్ణయించినట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుంది



భువనగిరి రోడ్డు వెంట మడిగెలు ఖాళీగా లేకపోవడంలో పలువురు వ్యాపారస్తులకు రోడ్డు పక్కన వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మార్కెట్ దుకాణాలకు వెంటనే టెండర్‌లు నిర్వహించి మడిగెలను కేటాయిస్తే వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉండటంతోపాటు వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు ఆదాయ వనరులు పెరుగుతాయి. -కన్నెబోయిన మహాలింగం, చిట్యాల

పది రోజుల్లో ఓపెన్ టెండర్ నిర్వహిస్తాం

చిట్యాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కోటి నలభై లక్షల రూపాయలతో 31 మడిగెల నిర్మాణం కాంట్రాక్టర్ నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయలేకపోయాడు. మడిగెలకు విద్యుత్‌సౌకర్యం కల్పించడంలో జాప్యం జరగడంతోనే టెండర్‌లను నిర్వహించలేదు. జిల్లా అధికారుల ఆదేశాలతో మరో పది రోజుల్లో ఓపెన్ టెండర్‌లు నిర్వహించి మడిగెలను వ్యాపారస్తులకు కేటాయిస్తాం. -జానయ్య, ఏఎంసీ కార్యదర్శి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్



ఆస్పత్రిలో రోగులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మర్రిగూడ : ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని 30పడకల ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి డయాలసిస్ సేవలు, రోగులకు మధ్యాహ్న భోజనం సరఫరా గురించి ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహ భావంతో ఉండాలని మెరుగైన సేవలు అందించాలని సూచించారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో భాగంగా నిర్వహించిన కంటి పరీక్షలను పరిశీలించారు. విషజ్వరాల కేసులు ప్రస్తుతం లేవని, గతేడాదితో పోలిస్తే డెంగీ, మలేరియా కేసులు ప్రస్తుతం తగ్గాయన్నారు. అదే విధంగా ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని, వారి పరిమితికి మించి వైద్యం చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కల్యాణ్‌చక్రవర్తి, మెడికల్ అధికారిని డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్‌పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నల్లగొండ : భాగస్వామ్య పింఛన్ పథకాన్ని రద్దు చేసి, పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ అక్టోబర్ 1న జాతీయ స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్‌పీఎస్ఈఎఫ్) తెలంగాణ అధ్యక్షులు మాచన రఘునందన్ అన్నారు. శుక్రవారం ఆయన నల్లగొండలో మాట్లాడారు. న్యూ పెన్షన్ స్కీమ్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అని పరిగణించే సీపీఎస్‌లో జమ అవుతున్న డబ్బును ప్రభుత్వాలు షేర్ మార్కెట్ పెట్టుబడిగా పెడుతున్నాయని ఉద్యోగులు అభిప్రాయ పడుతున్నట్లు తెలిపారు. దీంతో ఉద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. పంజాబ్, చండీఘర్‌లలో అక్టోబర్ 1న సీపీఎస్‌కు వ్యతిరేకంగా బెలూన్‌లను గాలిలోకి ఎగురవేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి తమను విముక్తి చేయాలని కోరుతున్న సందేశాన్ని ప్రజలకు తెలుపాలనే బెలూన్‌ల ను గాలిలోకి ఎగరవేసి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తాను వెళుతున్నట్లు రఘునందన్ తెలిపారు.

ట్రిపుల్‌ఆర్ బాధితుల కోసం సీఎంని కలుస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు : ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న బాధితులకు తగిన న్యాయం చేసేందుకు ట్రిపుల్‌ఆర్ దక్షిణ భాగంలోని ఎమ్మెల్యేలను తీసుకుని సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ట్రిపుల్‌ఆర్ బాధితులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను అయినా ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకొనేవాడిని కాదన్నారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు బాధితులను మభ్యపెడుతున్నారని.. వారిమాటలు విని నష్టపోవద్దన్నారు. నిస్వార్థంతో న్యాయం చేసే వారి వెంట ఉంటేనే మీరు అనుకున్న పరిహారం వస్తుందన్నారు. చౌటుప్పల్‌లోని దివీస్ కంపెనీని కాపాడేందుకు దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పు జరిగిందని, దానిని మార్పించి ట్రిపుల్‌ఆర్ వెళ్లే నియోజకవర్గ ఎమ్మెల్యేలంతా కలిసి ప్రజలకు నష్టం జరగకుండా చొరవ చూపుతానన్నారు. కాగా.. భూ నిర్వాసితులు ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోయిన వారికి తిరిగి భూమి ఇప్పిస్తే అంగికరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్, నారాయణపురం, ఘట్టుప్పల్ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆసిఫ్ నహర్ కాల్వను పరిశీలించిన అధికారులు



ఆసిఫ్‌నహర్ కాల్వను పరిశీలిస్తున్న నీటిపారుదలశాఖ ఎస్ఈ శివధర్మతేజ

శాలిగౌరారం : మండలంలోని ఐదు గ్రామాల చెరువులు నింపే ఆసిఫ్‌నహర్ కాలువను శుక్రవారం నీటిపారుదలశాఖ ఎస్ఈ శివధర్మతేజ పరిశీలించారు. నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి చెరువు నుంచి శాలిగౌరారం మండలం బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాల్లోని చెరువులు, కుంటలు నింపేందుకు నిర్మించిన ఆసిఫ్‌నహర్ కాల్వ ద్వారా నీరు చెరువుల్లోకి చేరడం లేదు. ఈ నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆసిఫ్‌నహర్ కాలువ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో పాటు నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ శాఖల మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు స్పందించి కాలువను పరిశీలించడంతో పాటు ఆధునీకరణ కోసం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాలని నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నీటిపారుదలశాఖ అధికారులు ఆసిఫ్‌నహర్ కాల్వను సందర్శించారు. ఎస్ఈ వెంట నీటిపారుదలశాఖ ఈఈ సత్యనారాయణ, ఏఈలు చంద్రశేఖర్, విక్రమ్, కాంగ్రెస్ పారీ నాయకులు దండ అశోక్‌రెడ్డి ఉన్నారు.

గొర్రెల పంపిణీ పథకం కొనసాగించాలి

గట్టుప్పల్ : గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకందారుల మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ గొర్రెలకు పథకానికి డీలు కట్టి పెండింగ్‌లో ఉన్నటువంటి వారికిక గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. ఫారెస్ట్ భూములలో జీవాలను మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్‌లో పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ అధ్యక్షుడు కుండే సత్తయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, మల్లేశం, మారయ్య, ధనంజయ, సుధాకర్, కర్నాటి వెంకటేశం, బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు .

చిట్యాలకు సిక్కుల నగర కీర్తన జాతీయ యాత్ర

చిట్యాల : సిక్కు మతస్తులకు చెందిన అమరవీరుల 350వ శతాబ్ది నగర కీర్తన జాతీయ యాత్ర శుక్రవారం చిట్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఈ యాత్ర బృందానికి చిట్యాలలోని శిక్కు మతస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకనకదుర్గా ఆలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు బస్సు యాత్రతో పాటుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1675లో శిక్కు మత తొమ్మిదో గురువైన శ్రీ గురు తేజ్ బహాదూర్ సాహిబ్ జీని మతంలోనికి మార్చేందుకు అప్పటి ఇస్లాం పాలకులు ఒత్తిడి తీసుకువచ్చినప్పటికీ మతం మారలేదన్నారు. దీంతో గురువు తేజ్ బహాదూర్‌తో పాటు మరికొందరు శిక్కుమతానికి చెందిన ఆయన శిష్యులకు శిరచ్ఛేదం శిక్షను విధించారని తెలిపారు. దీంతో అమరుల బలిదానాలను స్మరించుకుంటూ ఈ నగర కీర్తన జాతీయ యాత్రను చేపట్టినట్లు తెలిపారు.

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి



నల్లగొండ : ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్



నకిరేకల్ : ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, తదితరులు



నల్లగొండ టూ టౌన్: నివాళులర్పిస్తున్న ఎంజీయూ రిజిస్ట్రార్ రవి, తదితరులు



నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

నల్లగొండ, నల్లగొండ టౌన్, నల్లగొండ టూ టౌన్ : వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతిని శుక్రవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే సాగర్ రోడ్డులో ఐలమ్మ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణలు పూలమాల వేసి నివాళి అర్పించారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులు మల్లం మహేష్ , గుండాల నరేష్‌లు నివాళులర్పించారు. ఎంజీయూ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ అలువాల రవి, ఆకుల రవి, రమేష్ నివాళులర్పించారు.

కనగల్: చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి తహసీల్దార్ పద్మ,ఎంపీడీఓ కె. సుమలత, పూలమాల వేసి నివాళులర్పించారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణ కేంద్రంలోని రజక సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతిలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

కేతేపల్లి : మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని కాంగ్రెస్, రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కట్టంగూర్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఐలమ్మ జయంతి సందర్భంగా ఎంపీడీఓ పి జ్ఞానప్రకాశ్‌రావు, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నార్కట్‌పల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిట్యాల : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దకాపర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్యాల సీపీఎం కార్యాలయంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.

మునుగోడు : ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీఓ జి.చినమునయ్య, రజక సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగడాల లింగయ్యతదితరలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ఐలమ్మ 130జయంతిని పగిళ్ల బిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల, వివిధ పార్టీల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నల్లగొండ టౌన్ : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..



మర్రిగూడ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మునుగోడు : రజక సంఘం ఆధ్వర్యంలో..



కనగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



కేతేపల్లి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, రజక సంఘం నాయకులు



చిట్యాల: పెద్దకాపర్తిలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలు



నల్లగొండ : బతుకమ్మను పూజిస్తున్న ఉద్యోగులు



నాంపల్లి : బతుకమ్మలతో విద్యార్థినులు

నల్లగొండ: ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని ఎఫ్‌సీఐ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సుధీర్ కుమార్ అన్నారు. ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బతుకమ్మలను అందంగా పేర్చి పూజించారు. బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఏజీఎం రాఘవేంద్ర సింగ్, ఉద్యోగులు సుమలత, కలైసెల్వి, బిల్లా శ్రీనివాస రావు, రవి కుమార్, కేకే షా, శంకర్, రాము, దివ్య, సరిత, హిమబిందు, ఝాన్సీ, గిరీష్మ, సుప్రియ, శిరీష, భవ్య, స్వాతి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నాంపల్లి: బతుకమ్మ సంబరాలను నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు రంగురంగులపువ్వులను ఒక్కొక్కటిగా పేర్చి బతుకమ్మలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గాలెంక ఇందిర, కళాశాల అధ్యాపకులు శిరీష, బ్రహ్మాచారి, మహేశ్వర్ రెడ్డి, లోకేష్, మధుసూదన్, సృజన్ కుమార్, రజియా బేగం, నరసింహ, పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం స్థానిక వాసవి క్లబ్, వనితా, కపుల్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగాం కో ఆర్డినేటర్ దేవర శెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, క్లబ్ ప్రతినిధులు రేపాల పరిమళ, పబ్బతి వెంకన్న ,బ్రహ్మదేవర వేణు, చందా కృష్ణమూర్తి, రాచకొండ శ్రీను, కొత్తురు వెంకటేశ్వర్లు, గజ్జెల లావణ్య, గీతా, విజయలక్ష్మీ, పద్మ, దమయంతి, రామా శోభారాణి, ఝాన్సీ, శ్రీదేవి,రమా మంగమ్మ, అరుణ, రజితా, సుష్మ, సంతోషి, నిర్మల, స్వాతి, జయమ్మ, అలివేలు, పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లి, ఎడవల్లి గ్రామాల్లో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది సామూహిక బతుకమ్మ ఆడారు. అన్నప్రాసన, పోషకాహార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ : పోషణ మాసంలో భాగంగా నకిరేకల్ మండలం ఓగోడు అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టర్ లెవల్‌లో శుక్రవారం తక్కువ ఖర్చులో ఎక్కువ పోషకాలు లభించే వంటకాల ప్రదర్శన చేపట్టారు. ఈ వంటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసీసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నల్లగొండటౌన్ : పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. వేతనాలు వెంటనే చెల్లించకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, పోలె సత్యనారాయణ, పొన్న అంజయ్య, పగిడిమర్రి సర్వయ్య, ఎండీ.జహీర్, ఎర్ర అరుణ, ఏర్పుల సైదులు, కంచర్ల జానయ్య, కొండేటి నర్సయ్య, అలివేలు, సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిగా దుర్గామాత



చండూరు : పుల్లెంలలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



నకిరేకల్ : చందుపట్లలోని వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో..



చిట్యాల : మహాలక్ష్మి అలంకరణలో